## ఆర్డిఓ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల ధర్నా

**- అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకుంటే నిర్బంధిస్తారా**

**- సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అచ్చుత్ ప్రసాద్**

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు, అంగన్‌వాడీలు

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయాల వద్ద అంగన్‌వాడీ సమస్యల పరిష్కారానికై ధర్నా కార్యక్రమంకు పిలుపునిస్తే వారిని ఆందోళనకు వెళ్లకుండా కళ్యాణ దుర్గం బైపాస్‌లో పోలీసులు బస్సులను ఆపి వారిని నిర్బంధించడం దారుణమని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అచ్చుత్ ప్రసాద్ అన్నారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయ ఏఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అచ్యుత్ ప్రసాద్ మాట్లాడుతూ.. గత 48 సంవత్సరాల నుంచి అంగన్‌వాడీలు పేద గర్బిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు నేక సేవలందిస్తున్నా కనీసం వారికి ఉద్యోగ భద్రత కల్పించలేదన్నారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే ఫేస్‌యాప్ కాకుండా అంగన్‌వాడీ కార్యకర్తలకు పెట్టడం ఏంటన్నారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26వేల రూపాయలు అమలు చేయాలన్నారు. స్థానికంగా ఉన్న స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రికి అనేక సార్లు సమస్యలను తెలిపినా పట్టించుకోకపోవం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, అంగన్‌వాడీ కార్యకర్తలు అనసూయమ్మ, కొల్లమ్మ, లక్ష్మి, వన్నమ్మ, మంజుళా, కొల్లమ్మ, తిమ్మక్క, సాకమ్మ, మారెక్క తదితరులు పాల్గొన్నారు.

## శివ దీక్ష మండల పూజ కార్యక్రమం

**- హాజరైన మాజీ మున్సిపల్ ఛైర్మన్ వైపి రమేష్**

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

స్వస్తిశ్రీ శుభకృత్ నామ సంవత్సరం మాఘబహుళ పాడ్యమి రోజు సోమవారం పట్టణంలోని బావి బసవేశ్వర ఆలయంలో గురుస్వామి సోమశేఖర్ ఆధ్వర్యంలో తెల్లవారు జాము నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం రుద్రాభిషేకం, షోడస అభిషేకములు, ఉదయం 9:30 గణపతి హోమం, నవగ్రహ హోమం, మృత్యుంజయ హోమం, రుద్ర హోమం, పూర్ణా హుతి, మంగళ హారతి తీర్థప్రసాదము అందించారు. స్వామివారిని దర్శించు కునేందుకు పట్టణ పుర ప్రముఖులు మాజీ మున్సిపల్ చైర్మన్ వైపి రమేష్, వెలుగు లోకేష్, రాజస్థాన్ సేట్‌లు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. రాయలసీమలోనే అరుదైన స్పటిక లింగంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం మండల పూజా కార్యక్రమంకు జ్యోతులు పట్టే మహిళలు సాయంత్రం 4 గంటలకే శ్రీబావి బసవేశ్వర స్వామి ఆలయం దగ్గరకు చేరుకోవాలని అన్నారు. పట్టణంలో మండల పూజా కార్యక్రమంలో భాగంగా రాత్రి శివలింగం ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు.

## పాదయాత్రగా శ్రీశైలంకు బయల్దేరిన స్వాములు

శెట్టూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



శ్రీశైలం బయల్దేరిన శివ మాలదారులు

శెట్టూరు మండలం లక్ష్మంపల్లి గ్రామానికి చెందినటువంటి శివ మాలదారులు ఎంతో నిష్టిగా స్వామివారి దీక్ష చేపట్టి స్వామివారి దర్శనార ్ధం శ్రీశైలానికి పాదయాత్రగా బయల్దేరారు. గురుస్వామి ఎరిస్వామి మాట్లాడుతూ.. ఈ యాత్రలో మొత్తం 20 మంది పాల్గొంటున్నారు. ఈ యాత్ర 12 రోజులు కొనసాగి మహాశివరాత్రి రోజు శ్రీశైలంలో ఈ యాత్ర ముగింపు జరుగుతంది అనే గురు స్వామి తెలిపారు. ఈ యాత్రలో ముగింపు జరుగుతుంది. అనే గురు స్వామి తెలిపారు. ఈ యాత్రలో మరిస్వామి, వీరాంజినేయులు, గోవిందు, నాగరాజు, శివన్న, డ్రైవర్, ఎరిస్వామి, లోకేష్, మూర్తి, బీటీ, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మండల బలిజ సంఘం ఏర్పాటు



సభ్యలను ఎన్నుకుంటున్న దృశ్యం

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మండలపరిధిలోని బలిజ కులస్తులు దేవగిరి క్రాస్‌లోగల పంచముఖి ఆంజినేయస్వామి ఆలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం నామకరణం చేసి అందుకు అధ్యక్షునిగా బందూరు వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా దర్గాహొన్నూరు నాగభూషణ, సెక్రెటరీగా హరే సముద్రం రంజిత్‌కుమార్, జాయింట్ సెక్రెటరీగా నాగరాజు, అకౌంటెంట్‌గా భాస్కర్, జాయింట్ అకౌంటెంట్‌గా గోవింద్‌కు వీరందరినీ బలిజ కులస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం పెద్దలు తెలిపారు. అనంతరం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు విలేకర్లతో మాట్లాడుతూ.. మండలంలోని బలిజ సోదరులందరికీ ప్రభుత్వం తరుపున అందాల్సిన సంక్షేమ పథకాలను అందించడానికి శాయాశక్తులా కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆయా గ్రామాల బలిజ సోదరులు పాల్గొన్నారు.

## కుటుంబకలహాలతో వాలెంటీర్ అత్మహత్య



నవీన్ ఫైల్‌ఫోటో

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 06 ప్రభాతవార్త,

కుటుంభ కలహాలతో అత్మహత్య చేసుకొన్న బీపి నవీన్(32) మండల కేంద్రంలో వాలెంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న నవీన్ అదివారం రాత్రి తన ఇంటిలోనే ప్యాన్‌కు చీరతో ఉరివేసుకొని అత్మహత్య చేసుకొన్నాట్టుగా యస్ఐ పరశురాముడు తెలిపారు.తన భార్య 15 రోజుల క్రితం తన పుట్టింటికి వెళ్ళగా కుటుంబ కలహాలతోనే అత్మహత్య చేసుకొన్నట్టుగా కుటుంభ సబ్యులు తెలిపారు

## చెస్‌పోటీల్లో విద్యార్థి ప్రతిభ



ట్రోఫీ కైవసం చేసకున్న శామ్యూల్ స్టీఫెన్

హైదరాబాదులో ఈ నెల 3నుండి 5వ తేదీ వరకు జరిగిన అంతర్జాతీయ చెస్ పోటీల్లో అనంతపురం ద్వారకా నగర్ నారాయణ పాఠశాల విద్యార్థి శ్యామ్యూల్ స్టీఫెన్ నోబుల్ మొదటి స్థానంలో నిలిచి ట్రోఫీతో పాటు లక్ష రూపాయల నగదు బహుమతిని కూడా గెలుచుకున్నాడు. దేశవ్యాప్తంగా 513 మంది పాల్గొనగా స్టీఫెన్ 9 రౌండ్లలో 8.5 సాధించి ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నాడు. ఈ సందర ్భంగా పాఠశాల ఏజీఎం రమేష్‌బాబు, ప్రిన్సిపల్ ఆస్మాఖాన్, ఏవో రవీంద్ర, తల్లిదండ్రులు స్టీఫెన్‌ను అభినందించారు.

## ఇంటికి 5 లక్షలు మంజూరు చేయాలి

కణేకల్లు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



తహశీల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పేద ప్రజలకు సొంతింటి కల నేరవేరాలంటే ప్రతి పేద నిర్మించుకునే ఇంటికి రూ. 5 లక్షలు మంజూరు చేస్తే అప్పు లేకుండా సొంతిల్లు నిర్మించుకుంటాడని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గౌస్ ఫీర్ సహాయక్యదర్శి ముల్లా సర్మాష్ వలి, పట్టణ కార్యదర్శి మాభాష పార్టీ ఆదేశాల మేరకు జనవరి 17 నుంచి 29 వరకు ప్రభుత్వ గృహ నిర్మాణ లబ్దిదారులు ప్రజల వద్ద సంతకాల సేకరణ చేపట్టారు. ఇళ్ళు నిర్మించుకోవడానికి లక్షా 80 వేల రూపాయలు సరిపోదని, రూ. 5 లక్షలు మంజూరు చేసి ఉచిత సిమెంట్, ఇసుక ఇళ్ల నిర్మించుకున్న లేఔట్లలలో మౌళిక సదుపాయాల కల్పించేంతవరకు ఉద్యమిస్తామని తహశీల్దార్ రజాక్‌వలికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాంద్యంశాఖ కార్యదర్శి చందా హుస్సేన్, ఎన్ఐ డబ్ల్యు మండల ఆఫీసర్ బేరర్ ఎం శర్మాష్, బి. రమేష్ లబ్దిదారులు భాగ్యమ్మ, గౌరమ్మ, నాగమ్మ, లక్ష్మీ, రహీంబి, రాము, చిక్కన్న ఎ త్రిస్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించి...సంతాపం తెలిపి

రాయదుర్గం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



నివాళులర్పిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

రాయదుర్గం పట్టణ సమీపంలోని పై తోటకు చెందిన అంజనప్ప (65) సోమవారం ఉదయం గుండె పోటుతో మరణించారు. సమాచారం అందుకున్న రాయదుర్గం నియజక వర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి కిష్టప్ప ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్‌టి సి దప్ప, ఉపాధ్యక్షులు మనకన్న సభ్యులతో కలిసి మృతుడు స్వగృహం చేరుకుని పూల మాలలు వేసి నివాళులర్పించి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఆయన కుటుంబ సభ్యులను కలుసుకుని వారిని పరామర్శించి పెద్ద దిక్కుపోయారని అధైర్య పడవద్దని వారికి దైర్యం చెప్పి ఆయన దహన సంస్కారాలు చేయాల్సిన కార్యాలు ముగించాలని ఆయన చెప్పారు. పెద్దాయన ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చాలని మనమందరం కోరుకుంటూ ముందుకు సాగాలని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి ఉప కార్యదర్శి పై తోట రఘు, సభ్యులు తిమ్మప్ప, ఆ సేవా సమితి మీడియా సలహాదారులు బోయపాటి ప్రకాష్, కరుబ గురమాల్ శ్రీనివాసులు , భీమప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్జివ మహా సభలను జయప్రదం చేయండి

**- చర్చ్ కమిటీ అధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి**



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

గుమ్మఘట్ట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలోచర్చ్ అధ్యక్షులు,చల్లా రాజశేఖర్ చౌదరి, రాష్ట్రఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి, డాక్టర్ చల్లాగాలి ప్రభాకర్ సేవకులు ఐసయ్య, డిఎస్.పాల్, రోజ్లీ రాజేష్ తదితరులు విడుదల చేయగా ఈ సభలలో వాఖ్యలును అంతర్జాతీయ ప్రసంగీకులు, దైవజనులు దీవెనయ్య విచ్చేయుచున్నారు. కావున అనంతపురం జిల్లా నుంచి విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోసెఫ్ కిషోర్, పాస్టర్ జాన్‌పాల్, డాక్టర్ చింతన్న, ప్రసాద్,మధర్‌థెరిస్సా మహిళా సంఘ అధ్యక్షురాలు సెలిన చౌదరి, టీచర్ ప్రెస్కిల్లా, శశికళ, శోభ, రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ రుణయాప్‌లను రద్దు చేయడంపై హర్షం



మాట్లాడుతున్న వడ్డె రమేష్

గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

232 చైనా యాప్‌ల్లో 94 ఆన్‌లైన్ రుణయాప్‌లను కేంద్ర హోంశాఖామంత్రి రద్దు చేయడంపై బిజెపి ఒబిసి మోర్చా పట్టణాధ్యక్షులు వడ్డె రమేష్ సోమవారం హర్షం వ్యక ్తం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రుణయాప్‌ల దా ్వరా ప్రధానంగా విద్యార్థులు, అమాయకప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొని ప్రాణాలు తీసుకున ్న సంఘటనలు వున్నాయన్నారు. ఆర్ధిక అవసరాలను ఆసరాగా చేసుకుని రుణ యాప్‌ల నిర్వాహకులు తీవ్ర మానసికవత్తిడికి గురిచేసేవారన్నారు. దీంతో యువత యాప్ నిర్వాహకుల వత్తిళ్లను తట్టులేక చాలా మంది బలయ్యారన్నారు. ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం స్పందించి ఆన్‌లైన్ రుణయాప్‌లను రద్దు చేయడం హర్షనీయమని ఆయన పేర్కొన్నారు.

## హెచ్‌ఐవి వ్యాధిపట్ల అవగాహన కార్యక్రమం



హెచ్‌ఐవి వ్యాధిపట్ల అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గుడిబండ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

గుడిబండ మండల ఎస్సీ కాలనీలో గుడిబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం వారు వైద్యశిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా హెచ్‌ఐవి వ్యాధిపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిదానంద మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అలాగే నిశ్శబ్దాన్ని వీడి ప్రతి ఒక్కరూ హెచ్‌ఐవి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. పిఎఫ్ఓ సేతు, ఈవి రమణ హెచ్‌ఐవి, టిబి, ఎస్టిఐ గురించి అవగాహన కల్పించారు. అలాగే చైల్డ్ అండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ డిఆర్పి రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. హెచ్‌ఐవి గురించి యువత అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ చిదానంద, ఎంఎల్‌హెచ్‌పి రాణి, ఏఎన్ఎం సావిత్రమ్మ, ఆశా వర్కర్లు, పిఎఫ్ఓసేతు ఈవి రమణ, డిఆర్పి రమేష్ యాదవ్, జోనల్ సూపర్‌వైజర్ వెంకట్, లింక్ వర్కర్స్ సరితమ్మ, బషిరున్, హరి, బాలు, గౌరమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి వరకు ఎందుకు.. మాతో చర్చకు సిద్ధమేనా..

శెట్టూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మండల కన్వీనర్ సోమనాథ్‌రెడ్డి

శెట్టూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి కార్యాలయంలో వైకాపా నాయకులు విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లా డుతూ.. మంత్రిపై టిడిపి నాయకులు అసత్య ఆరోపణ లపై మేము చర్చకు సిద్ధం మీ సవాలు మేము స్వీకరిస్తు న్నామని వైకాపా నాయకులు పేర్కొన్నారు. ఒక బిసి మహిళ ఎదుగుదలను ఓర్వలేక టీడీపీ నాయ కులు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. సర్వే నెంబర్ 229లో ఉన్నటు వంటి 70.45 ఎకరాల భూమి మా మంత్రికి సంబంధం లేదు. ఇప్పటికి సుజలామ్ కంపెనీ పేరు మీదే ఉందన్నారు. టీడీపీ వాళ్ల కొంటే.. కబ్జా అవ్వదు వైసీపీ వాళ్ల కొంటే కబ్జా అవుతుందా.. అని ప్రశ్నించారు. అక్రమ రవాణా చేయడం మీ ఉన్నం హనుమంతరాయ చౌదరి కుటుంబం వాళ్లకే సొంత మన్నారు. ప్రజల్లో ఉనికిని కాపాడుకోవడం కోసమే మంత్రిపై నిత్యం టీడీపీ కుట్రలు చేస్తోం దని, ఇకనైనా మీ కుట్ర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ సోమనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచు బొమ్మాజి రమేష్, ఉషమ్మ అభిమాని పోస్ట్ రామకృష్ణ, వైస్ ఎంపిపి చెవుల కృష్ణప్ప, మాజీ సర్పంచు గొల్ల వీరభద్ర, చటాకుల రామాంజి, డీలర్ వన్నూ రప్ప, మహ్మద్, పియల్ తిప్పేస్వామి, చింతర్ల పల్లి గోవిందు, అనుపల్లి నాగరాజు, మహేష్, నరసిహా, యువరాజు, మారుతి, ధన, తిప్పేస్వామి, సురేష్ పాల్గొన్నారు.

## మైలారలింగేశ్వరస్వామికి విగ్రహా ప్రతిష్ఠాపన



మైలారలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజల దృశ్యం

అమరాపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని మద్దనకుంట గ్రామం నందు కురుబ కులస్తులు ఆరాధ్య దైవంగా భావించే శ్రీ మైలార లింగేశ్వరస్వామి, తుప్పద మాదమ్మ, గంగామాళమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నూతన దేవాలయంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా మడకశిర నియోకజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఈ కార్యక్రమంలో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కనీ ్వనర్ శివరుద్రప్ప, కన్వీనర్ గణేష్, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, మండల కార్యదర్శి జయరాం,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యలు జయకుమార్, బిసి సెల్ కార్యదర్శి గురు సిద్ధప్ప, రవికుమార్, మంజునాథ్, పట్టణ అధ్యక్షులు మనోహార్, చంద్రప్ప, రఘు, నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు విచ్చేసిన ప్రముఖులకు ఘనంగా సన్మానం చేశారు.

## విద్యార్థులపై తేనెటీగల దాడి

**-ఇరువురు విద్యార్థులను చుట్టిముట్టి కుట్టడంతో పరిస్థితి విషమం**



తేనెటీగలు కుట్టి గాయపడిన బాలురు

గోరంట్ల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో గల చెట్టులో వున్న తేనెటీగలు దాదాపు పది మందిపై ఒక్కసారిగా దాడి చేయడంతో గాయపడ్డారు. అయితే బాలురు ఉన్నత పాఠశాల వెనుక కాపురం వుంటున్న హుస్సేన్ కుమారుడు అబ్దుల్‌రహిమాన్ రాజీవ్‌కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. పాఠశాల నుండి ఇంటికి వెళుతుండగా ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేయడంతో అబ్దుల్‌రహిమాన్‌తో పాటు హాస్టల్ విద్యార్థి ఎస్.ప్రవీణ్ ముఖాలు, చేతులకు తలకు కుట్టడంతో ముళ్లుగుచ్చుకుని గాయపడ్డారు. దీంతో వెంటనే రాజీవ్‌కాలనీకి చెందిన ఫక్రుద్దీన్ అప్రమత్తమై అబ్దుల్‌రహిమాన్‌ను హాస్టల్ ఎదుట వున్న నీటి గుంతలోకి ముంచడంతో తేనెటీగల బారి నుండి బయటపడ్డాడు. అనంతరం తన ఆటోలోనే గోరంట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. డాక్టర్ వినోద్‌కుమార్ మరియు సిబ్బంది శ్రమించి గుచ్చుకున్న ముళ్లను తొలగించి ప్రథమ చికిత్స అనంతరం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి 108లో తరలించినట్లు తెలిపారు. అయితే బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో గల చెట్టులో వున్న తేనెటీగలు ఎక్కువగా వున్నాయని, తరుచా ఎవరో ఒకరిపై దాడులు చేస్తున్నాయని ఆ ప్రాంతానికి చెందిన వారు చెబుతున్నారు.

## ఎంపిటిసిని పరామర్శించిన ఎమ్మెల్యే తిప్పేస్వామి



రామచంద్రప్పను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

గుడిబండ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

గుడిబండ మండల పరిధిలోని సిసిగిరి పంచాయితీ ఎంపిటిసి రామచంద్ర ఇటీవల కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తుమకూరు ఆసుపత్రిలో చికిత్స పొంది తన స్వగ్రామం బైరేపల్లి గ్రామంలో ఉంటున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి బైరేపల్లి గ్రామంలో రామచంద్ర స్వగృహంలో అతనిని కలిసి దైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పార్టీ మీకు ఎల్లప్పుడూ అండగాఉంటుందని అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలోఎంపిపి రాధమ ్మ, సర్పంచులు డిఎల్ఎంజారేగౌడ్, రంగస్వామి, ఎస్ఎంసి చైర్మన్‌నాగప్ప, డీలర్ కరేగౌడ్ తదితర వైకాపా నాయకులు, సిద్దూ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా గాజుల శ్రీనాథ్



గాజుల శ్రీనాథ్

రామగిరి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

రామగిరి మండల అధ్యక్షుడిగా గాజుల శ్రీనాథ్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేస్తూ బిజెపి జిల్లా అధ్యక్షులు వజ్రభాస్కర్‌రెడ్డి నియామక పత్రాన్ని సోమవారం అందజేశారు. ఆదివారం అనంతపురంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఈ ఎంపిక జరిగినట్టు శ్రీనాథ్ తెలిపారు. కొన్నేళ్లుగా బిజెపి అభివృద్ధి కోసం పని చేస్తున్నారు. ప్రస్తుతం మండల ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న ఈయనను మండల అధ్యక్షుడిగా ఎంపిక చేశాడు. నూతనంగా ఎంపికైన శ్రీనాథ్ మాట్లాడుతూ.. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తన ఎంపికకు సహకరించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు వజ్రభాస్కర్‌రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇంటి నిర్మాణానికి 5 లక్షలు కేటాయించాలి

**-తహశీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ ధర్నా**

ఉరవకొండ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

నవరత్నాల్లో భాగంగా రాష్ట్రంలో అందరికీ ఇళ్ళు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటి నిర్మాణానికి ఇస్తున్న 1.8 లక్షల రూపాయలను 5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం సీపీఐ పార్టీ ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎస్.శివన్న మాట్లాడుతూ ఇంటి నిర్మాణ బాధితుల పక్షాన సీపీఐ పోరుబాట చేపట్టిందని అందులో భాగంగా లబ్దిదారుల సంతకాల సేకరణ చేపట్టడం జరిగిందన్నారు. జగనన్న కాలనీల్లో నిర్మాణానికి అవసరమైన మౌళిక సదుపాయాలు ఏమాత్రం కల్పించడంలేదని దీంతో లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తోందన్నారు. ఇంటి స్థలాలను పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈనెల 22న విజయవాడలో రాష్ట్రస్థాయిలో జరిగే మహాధర్నాకు లబ్దిదారులు పెద్దఎత్తున తరలిరావాలన్నారు.ధర్నా అనంతరం తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉరవకొండ, వజ్రకరూరు మండలాల కార్యదర్శి తలారి మల్లికార్జున, సుల్తాన్, చేనేత నాయకులు పురిడి తిప్పయ్య, మహిళా సమాఖ్య నాయకులు నూర్జహాన్, వన్నూరమ్మ, ఏఐటీయుసీ నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్ధవదూతల ఉత్సవాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే



వెలిగొండ గ్రామంలో సిద్ధవదూతలను దర్శించు కొంటున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో జరుగుతున్న శ్రీ సిద్దావదూతల ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి హాజరయ్యారు. ఉదయం ఆయన గ్రామానికి చేరుకోగానే వైస్ ఎంపీపీ యం.నరసింహులు, గ్రామ సర్పంచ్ రామాంజినేయులు, ఇతర వైసీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే శ్రీ సిద్దావదూత, శ్రీ భగళాముఖి అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విడపనకల్లు జెడ్పీటీసీ హనుమంతు, వైసీపీ స్థానిక నాయకులు నాగప్ప, సుధాకర్, చెన్నకేశవులు, లాలు, సిద్దప్ప, చెన్నరాయుడు, శంకరప్ప, ఎర్రిస్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ భగళాముఖి అమ్మవారి రథోత్సవం



శ్రీ భగళాముఖి అమ్మవారి రథం లాగుతున్న భక్తులు

ఉరవకొండ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో వెలిసిన శ్రీ భగళాముఖి అమ్మవారి రథోత్సవం సోమవారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగింది. సాయంత్రం శ్రీ గురుసిద్దేశ్వరస్వామి మఠం నుండి శ్రీ గురులింగప్పస్వామి, గ్రామ ప్రజలు, భక్తులు శ్రీ భగళాముఖి అమ్మవారి ఆలయానికి వెళ్లి జెండా ప్రతిష్టాపన గావించారు. అనంతరం శ్రీ భగళాముఖి అమ్మవారి పూజ కార్యక్రమం నిర్వహించి సాయంత్రం అమ్మవారి ఉత్సవమూర్తిని మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ రథంలో కొలువుదీర్చి రథాంగ పూజలు నిర్వహించిన అనంతరం భగళమ్మ పాహిమాం అంటూ భక్తులు రథాన్ని లాగారు. రథోత్సవంలో గ్రామానికి చెందిన వారే కాకుండా చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు సైతం పెద్దఎత్తున పాల్గొనడం కనిపించింది. కాగా రాత్రి శ్రీ గురు సిద్దేశ్వరస్వామి రథోత్సవంలో భాగంగా భక్తులందరూ కలిసి ఉచ్చాయం ఎత్తిన అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. నంది కోలాటములతో గంగసీటి ఊరేగింపు, ఆలూరు శ్రీ గురుసిద్దేశ్వర స్వాముల వారి జీవ సమాధి నుండి తెచ్చిన తీర్థమును తీసుకొచ్చిన అనంతరం మంగళవారం తెల్లవారుజామున శ్రీ గురుసిద్దావదూతల వారిరథోత్సవం, పీఠాధిపతి ఆధ్వర్యంలో భవిశత్తును తెలిపే కార్ణికం చెప్పబడనుంది.

## అక్రమంగా తరలుతున్న బియ్యం పట్టి వేత

మడకశిర టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



విజిలెన్స్ దాడుల్లో 165 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యం పట్టి వేత

మడక శిర పట్టణ సమీపంలోని మదిగిరి రోడ్డు చెక్‌పోస్టు వద్ద సోమవారం ఉదయం 6 గంటల సమయంలో మడకశిర నుంచి కర్ణాటక ప్రాంతం పావగడకు ఈచర్ వాహనంలో 165 క్వింటాల్లతో ప్రజా పంపిణీ బియ్యం వాహనాన్ని విజిలెన్స్ అధికారులు సీజ్ చేశారు. సీజ్ చేసిన వాహనంలో ఉన్న 165 క్వింటాళ్ల బియ్యంలో గోదాముకు తరలించి వాహనాన్ని మడకశిర పోలీస్‌స్టేషన్ వద్ద ఉంచారు. ముగ్గురుపై క్రిమినల్ కేసు నమోదు చేశామని సిఐ రామారావు ఏఓ వాసు, ప్రకాష్ సిబ్బంది, సిఎస్‌డిటి హారతిలు తెలిపారు.

## 8వ విడత భూ పంపిణీ వెంటనే చేపట్టాలి

**-తహశీల్దార్‌కు విన్నవించిన ఎంఆర్‌పీఎస్ నాయకులు**

ఉరవకొండ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

ప్రభుత్వం 8వ విడత భూ పంపిణీను వెంటనే చేపట్టి ఎస్సీ మాదిగ, బడుగు బలహీనవర్గాలకు చెందిన ఒక్కొక్క కుటుంబానికి 5 ఎకరాల చొప్పున భూమిని పంపిణీ చేయాలని ఎంఆర్‌పీఎస్ కోరింది. సోమవారం పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో ఈమేరకు తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్‌కు నాయకులు వినతిపత్రం అందజేశారు. పెద్ద కౌకుంట్ల గ్రామంలో భూ పంపిణీ కింద తీసుకున్న దరఖాస్తులలో అక్రమాలు జరిగాయని స్థానికంగా లేని వారి దరఖాస్తులను పరిగణిలోకి తీసుకోరాదని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు యం.రాజు, ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల రవి, తాలుకా అధ్యక్షుడు జె.చెన్నప్ప, ప్రధాన కార్యదర్శి ఎన్.సురేష్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నిత్యన్నదానికి 70 క్వింటాళ్ల బియ్యం వితరణ

ఉరవకొండ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీశైలం మల్లికార్జున సన్నిధిలో భక్తులకు జరిగే నిత్యన్నదాన కార్యక్రమానికి వజ్రకరూరు మండలానికి చెందిన శివస్వాములు 70 క్వింటాళ్ల బియ్యాన్ని అందించారు. భక్తుల నుండి సేకరించిన బియ్యాన్ని సోమవారం వజ్రకరూరులోని శ్రీ నగరేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఐచర్ వాహనంలో లోడ్‌చేసి శ్రీశైలానికి తరలించారు. మహోన్నత కార్యక్రమంలో తాము పాలుపంచుకోవాలన్న ఉద్దేశంతోనే బియ్యంను భక్తుల నుండి సేకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ నగరేశ్వరస్వామి ఆలయ అర్చకులు రామయ్యస్వామి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు మోలక బాలరామాంజినేయులు, వెంకటేష్, నాగరాజు, నరసింహులు, తిరుమలేశ, హనుమంతు, శివమాలదారులు పాల్గొన్నారు.

## నాలుగురోజులు ఆధార్ ఎన్‌రోల్‌మెంటు

బత్తలపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మండలంలోని ప్రజల సౌకర్యం కొరకు నాలుగు రోజుల పాటు ఆధార్ ఎన్‌రోల్‌మెంటు క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ సాయిమనోహార్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 7వ తేదీన బత్తలపల్లి 1(బత్తలపల్లి బాలుర ఉన్నతపాఠశాలలో), తంబాపురం(సంగాల పంచాయితీ కార్యాలయంలో), సంజీవపురం(సచివాలయంలో) పంచాయితీలలో ఎన్‌రోల్ మెంటు జరుగుతుందన్నారు. అదేవిధంగా 8వ తేదీన బత్తలపల్లి 2( బాలికలున్నత పాఠశాలలో), రామాపురం(సచివాలయంలో), సంజీవపురం(జచివాలయంలో) పంచాయితీలకు, 9వ తేదీన అప్పరాశ్చేరువు( సచివాలయంలో), డి.చెర్లోపల్లి( సచివాలయంలో), ఈదుల ముష్టూరు( సచివాలయంలో) పంచాయితీలకు, 10వ తేదీన పోట్లమర్రి(సచివాలయంలో), దంపెట్ల( సచివాలయంలో) , మాల్యవంతం( సచివాలయంలో) పంచాయితీలకు ఎన్‌రోల్, అప్‌డేట్ చేస్తారన్నారు. ఈ క్యాంపులలో డిజిటల్ అసిస్టెంట్లు అనిల్‌కుమార్, శ్రీకాంత్, గంగాధర్‌లు ఆధార్ అప్‌డేటు, ఎన్‌రోల్ చేస్తారన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# వృక్షాలు నరికివేసిన ఘటనపై చర్యలకు మీనమేశాలు ఎందుకో : ఆర్సీపి

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : పాఠశాల ఆవరణంలో నీడనిచ్చే భారీ వృక్షాన్ని నరికివేసిన ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత విద్యాశాఖ అధికారులకు తెలిపినా చర్యలు తీసుకోవడంలో మీనమేశాలు ఎందుకు వేస్తున్నారో అర్థం కావటం లేదని ఆర్సీపి పుట్టపర్తి డివిజన్ కార్యదర్శి మున్నా సందేహం వ్యక్తం చేశాడు. తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో చెట్లు నరికివేసిన ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం పాఠశాల ఆవరణంలో చెట్లను నరికివేసిన ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినప్పటికి అధికారుల నుంచి ఎటువంటి స్పందన లేదన్నారు. వృక్షో రక్షిత రక్షితః అని విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయుడే కాసులకు కక్కుర్తిపడి చెట్లను నరికివేయించడం సమంజసంగా లేదన్నారు. నరికివేసిన ఘటనపై సంబంధిత అధికారులు విచారణ జరిపి సదరు ఉపాధ్యాయునిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ తహశీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి నివేదికను ఇవ్వాలని అక్కడే ఉన్న ఏంఈఓ ఖాదర్‌బాషను తహశీల్దార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్సీపి కార్య కర్తలు వెంకటరమణ, గౌస్‌పీర్, ఈశ్వరయ్య, వెంకటేష్, వెంకట రమణలు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఆర్సీపి నాయకులు

# అనారోగ్యంతో మహిళ మృతి
## - నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

నల్లచెరువు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని వీవర్స్ కాలనీలోని పోలీస్‌స్టేషన్ వీధిలో నివాసం ఉంటున్న గాజేఖాన్ పల్లికి చెందిన పి. శాంతమ్మ(40) అనే మహిళ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి నల్లచెరువు స్థానిక వైసిపి నాయకులతో కలిసి సోమవారం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, వైస్ ఎంపిపి నారాయణస్వామి, బిసి కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్, కోఆప్షన్ బట్టి హైదర్‌వలి, మండల జేసిఎస్ కన్వీనర్ రాజశేఖర్, మాజీ సర్పంచ్ రవికుమార్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి రమణ, దొడ్డప్ప తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ,వైసిపి నాయకులు

# వైఎస్ఆర్ సంచార పశువైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి

గాండ్లపెంట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్సార్ సంచార పశువైద్య సేవలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మండల పశువైద్యాధికారి చెన్నకేశవనాయక్ సూచించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ గతంలో నియోజకవర్గానికి ఒక్కటే వెటర్నరీ అంబులెన్స్ ఉండేదన్నారు. ప్రస్తుతం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి చొరవతో తలుపుల, గాండ్లపెంట, ఎన్‌పికుంట మండలాలకు కలిపి మరో వెటర్నరీ అంబులెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున పాడి రైతులు 1962 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసిపశువైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వెటర్నరీ డాక్టర్ చెన్నకేశవనాయక్ తెలిపారు.

# నేడు ఓడిసిలో గడపగడపకు మనప్రభుత్వం

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : నేడు(మంగళవారం) మండల కేంద్రం ఓడీచెరువులో నిర్వహించే గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రతినిధి, ఓడిసి టౌన్ మండల కన్వీనర్ కోళ్ల క్రిష్ణారెడ్డిలు వేర్వేరు ప్రకటనల్లో తెలియచేశారు. ఈ కార్యక్రంలో పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పాల్గొంటారన్నారు. ఎమ్మెల్యే గడపగడపను సందర్శించి ప్రజలతో మమేకమై ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాల అమలుపై చర్చిస్తారన్నారు. కావున ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ శ్రేణులు, మండల స్థాయి అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# కేజిబివిలో స్పోకెన్ ఇంగ్లీష్‌పై అవగాహన

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : స్థానిక కేజిబివిలో సోమవారం విద్యార్థులకు ద రైజ్ స్పోకెన్ ఇంగ్లీష్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు రాజశేఖర్ యాదవ్ స్పోకెన్ ఇంగ్లీష్‌పై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంగ్లీష్ బాష చాలా కీలకం అన్నారు. తోటి విద్యార్థులతో తరచూ ఇంగ్లీష్ మాట్లాడం అలవాటు చేసుకుంటే క్రమేనా ఇంగ్లీష్ అనర్గలంగా మాట్లాడవచ్చునన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్, మోటివేషనల్ స్పీచ్ క్లాస్ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ గోపి, ఎస్ఓ షబానా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బళ్లారిలో 11న కన్నడ సాహిత్య సమ్మేళనం

బళ్లారి, ఫిబ్రవరి06, ప్రభాతవార్త ; కన్నడ సాహిత్యపరిషత్ బళ్లారి తాలూకా శాఖచే 6వ బళ్లారి తాలూకా కన్నడసాహిత్య సమ్మేళనాన్ని ఈనెల 11న స్థానిక రాఘవ కళామందిరంలో చేపట్టినట్లు సాహిత్యపరిషత్ తాలూకా అధ్యక్షుడు కె.వి.నాగరెడ్డి తెలిపారు. సోమవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన ఈసారి జరిగే 6వ తాలూకా కన్నడసాహిత్య సమ్మేళనానికి అధ్యక్షుడిగా ప్రముఖ రంగస్థల కళాకారుడైన రమేష్‌గౌడపాటిల్‌ను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. 11న ఉదయం 10;30 గంటలకు రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.శ్రీరాములు సాహిత్య సమ్మేళనాన్ని ప్రారంభిస్తారని, దీనికి ముందు ఉదయం 7;30 గంటలకు సాహిత్య సమ్మేళనం ధ్వజారోహణ కార్యక్రమాన్ని నగరమేయర్ రాజేశ్వరి సుబ్బరాయుడు ఆవిష్కరిస్తారు. కన్నడమాతా భువనేశ్వరి, అధ్యక్షుడి ఊరేగింపు జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, ఈ ఊరేగింపు ప్రదర్శనకు శ్రీకారం చుడతారని చెప్పారు. జానపద కళాబృందాలతో మేళతాళాలతో ఊరేగింపు ప్రదర్శన స్థానిక కమ్మాభవన్ నుంచి నగరంలోని ప్రముఖ రోడ్ల మీదుగా రాఘవ కళామందిరంకు చేరుకుంటుందన్నారు. రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపిన ఆయన, సమ్మేళనంలో కవులకు హెచ్చు ప్రాధాన్యం ఇచ్చి సుమారు 30 మంది కవుల నుంచి కవిగోష్టి నిర్వహించడం జరుగుతుందని, ఇదే సందర్భంలో వివిధ రంగాల్లో సాధన కనబరిచిన 30 మందికి సాహిత్యపరిషత్‌చే గౌరవ సత్కారం చేయనున్నట్లు తెలిపారు. సాయంత్రం 4 గంటలకు సమ్మేళనం ముగింపు సమావేశం జరుగుతుంది, స్థానిక కాంగ్రెస్ యువ నాయకుడు నారా భరత్‌రెడ్డి, దరూరు శాంతన్నగౌడ, కె.వెంకటరెడ్డి తదితరులు పాల్గొంటారని, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. యల్లన్నగౌడశంకరబండ, పురుషోత్తంహంద్యాళ్, జిలాన్‌బాషా, ప్రకృతిరెడ్డిలచే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఈ సందర్భంలో డా.నిష్టిం రుద్రప్ప, కార్తీక్‌మఠిస్వామి, కొళగల్ అంజిని, కె.వి.నాగరెడ్డి, నాజీర్‌పాషా, రామచంద్ర, సంగమేశ్వర్, పి.చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న కన్నడసాహిత్య పరిషత్ తాలూకా అధ్యక్షుడు కె.వి.నాగరెడ్డి

# బకాయిలు చెల్లింపు వాటి చట్టబద్దత అనే అంశంపై సమావేశం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 6ప్రభాతవార్త బకాయిలుచెల్లింపు వాటి చట్టబద్దత అనే అంశంపై వివిధ సంఘాల నాయకులతో సోమవారం స్థానిక ఆర్ఎన్‌బి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బి.గోపికృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తమకు రావాల్సిన న్యాయమైన జీతాలు 1వ తేదిన చెల్లించేటట్టుగా ది ఏలు సరెండర్లు అడిషనల్ సరెండర్లు జిపిఎఫ్‌లు, ఏపిజెఎల్ఐసిలు గ్రూప్ ఇన్సురెన్స్ స్కీమ్‌లు వీటికి ఒక నిర్దిష్టమైన తేదీలలో చెల్లించేటట్టుగా ఒక చట్టం చేయవలసిన అవసరం ఉందని అన్ని ఉద్యోగసంఘ నాయకులు అభిప్రాయ పడ్డారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న కష్టాలు కన్నీళ్లు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న కష్టాలను వారు ఏకరువు పెడుతూ వీటన్నింటినీ వీలైనంత త్వరగా ప్రభుత్వం పరిష్కరించే దిశగా చూడాలని ఈ చర్చ వేదిక తీర్మానించిందని వారు తెలిపారు. ఈ చర్చ వేదికలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ, జిల్లా సెక్రెటరీ రామనాయక్, అసోషియేట్ రమణకుమార్, ఉపాధ్యక్షురాలు సాంబశివమ్మ, వేణుగోపాల్, పట్టణ గ్రామీణ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



న్యూటౌన్06: చర్చా వేదికలో పాల్గొన్న దృశ్యం

# నారాయణ విద్యా సంస్థల వేదింపులకు మరో విద్యార్థిని బలవన్మరణం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త బస్టాండ్ సమీపంలో ఉన్నటువంటి నారాయణ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నటువంటి విద్యార్థిని ఆ కళాశాలపై నుంచి దూకి ఆత్మహత్య ప్రయత్నం చేయడం జరిగింది. దీనిపై సోమవారం అంబేద్కర్ విగ్రహం వద్ద పిడిఎస్‌యు ఐసా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోపిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వీరేంద్ర ప్రసాద్, టౌన్ అధ్యక్షులు బండారి శంకర్, ఐసా జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఆలం, జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రతిభా భారతి మాట్లాడుతూ.. నారాయణ విద్యా సంస్థలలో ప్రతి ఏడాది ఫీజుల ఒత్తిడిని తట్టుకోలేక చాలా మంది సూసైడ్ చేసుకుని చనిపోవడం జరిగింది. దీనిపై అనేక సంఘాలు పలు మార్లు విద్యాధికారులను హెచ్చరించిన నారా యణ విద్యా సంస్థలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ రోజు కూడా అదే విధంగా నారాయణ కళాశాలలపై నుంచి దూకి మొదటి సంవత్సరం చదువుతున్నటువంటి విద్యార్థిని ఆత్మహత్య ప్రయత్నం చేయడం జరిగింది. ఇలాంటి ఇంకొకసారి పునరావృతం కాకుండా వెంటనే దీనికి కారకులైనటువంటి నారాయణ విద్యా సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసు కుని ఆ కళాశాలను వంఎటనే సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు. లేకపోతే రాబోయే రోజునల్లో ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా కమిటీ సభ్యులు వేణు, చిన్న, హరీష్, హర్ష, అజయ్, ప్రవీణ్, కార్తీక్, మహేష్, పాల్గొనడం జరిగింది.



నిరసన తెలియజేస్తున్న పిడిఎస్‌యు ఐసా విద్యార్థి సంఘాలు

# బళ్లారి జిల్లాకు 21న అమిత్‌షా రాక
## - జిల్లా మంత్రి బి.శ్రీరాములు

బళ్లారి, ఫిబ్రవరి06, ప్రభాతవార్త ; జాతీయ బీజేపీ సీనియర్ నాయకుడు, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఈనెల 21వ తేదీన బళ్లారికి రానున్నట్లు జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.శ్రీరాములు తెలిపారు. రానున్న విధానసభ ఎన్నికల నేపథ్యంలో అమిత్‌షా పర్యటన పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతుందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.శ్రీరాములు తెలిపారు. బళ్లారిలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన మంత్రి, నగరంలో నూతనంగా నిర్మించిన డా.బాబుజగ్జీవన్‌రామ్ భవనాన్ని, జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ప్రారంభించి ఆవిష్కరించారు. ఈ సందర్భంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన మంత్రి జనవరి నెలలో ప్రధాని మోదీ తొలిసారిగా కర్ణాటక రాష్ట్రంలో పర్యటనకు వచ్చారని, ఎన్నికలు దగ్గర పడుతుండడంతో కేంద్రం నుంచి పార్టీ సీనియర్ నాయకులు సహజంగానే రాష్ట్రానికి రానున్నట్లు, కేంద్ర మంత్రి అమిత్‌షా ఎన్నికల నేపథ్యంలో బళ్లారికి రానున్నట్లు చెప్పారు. జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలతో చర్చించి భారీస్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. గత అనేక సంవత్సరాలుగా డా.బాబు జగ్జీవన్‌రామ్ భవన నిర్మాణానికి ప్రజలు, దళితసంఘాల నుంచి జిల్లా యంత్రాంగానికి తీవ్రంగా డిమాండ్ చేసేవారని, ఈ నేపథ్యంలో రూ.కోటి వ్యయంతో ఈ భవనాన్ని ఆధునీకీకరించినట్లు, నేడు బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీవర్గాలకు చెందిన అధిక జనసంఖ్య ఉండడంతో ప్రజలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. జేడీఎస్ నాయకుడు, మాజీ సీఎం హెచ్.డి.కుమారస్వామి వ్యాఖ్యలు చేసినట్లుగా ప్రహ్లాద్‌జోషి ముఖ్యమంత్రి అవుతారనే విషయంలో ఎటువంటి నిజం లేదని, ప్రహ్లాద్‌జోషి ప్రస్తుతం కేంద్రమంత్రిగా ఉన్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి బసవరాజబొమ్మై నేతృత్వంలోనే ఎన్నికలు జరుగుతాయని, కుమారస్వామి చేసిన వ్యాఖ్యలతో గందరగోళంలేదని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీ జె.శాంత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా మంత్రి బి.శ్రీరాములు

# జస్టిస్ సదాశివ సిఫారసు నివేదిక జారీ చేయాలని డిమాండ్ చేస్తూ
## - ఫిబ్రవరి 14న బెంగళూరులో దళిత సముదాయాల బృహత్ సమావేశం





మాట్లాడుతున్న కరియప్ప గుడిమని

బళ్లారి, ఫిబ్రవరి06, ప్రభాతవార్త ; న్యాయమూర్తి ఎ.జె.సదాశివ కమిషన్ సిఫారసు నివేదికను కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేయాలని డిమాండ్ చేస్తూ మాదిగ, చలవాది, త్రిమ తస్ట చర్మకారులు, అలెమారి( సంచార) సముదా యాల ప్రజల బృహత్ సమావేశాన్ని ఈనెల 14వ తేదీన బెంగళూరులోని ఫ్రీడమ్ పార్కులో జరపనున్నట్లు సముదాయాల నాయకులు కరియప్పగుడిమని తెలిపారు. స్థానిక పత్రికాభవన్‌లో సోమవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడారు. జస్టిస్ సదాశివ కమిషన్ నివేదికను ఆమోదించి వెంటనే కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 341(3)కు వెంటనే సవరణ చేసి, వెనకబడినవర్గాల కాంతరాజ నివేదికను బహిరంగపరిచి యథాతథంగా అమలుపరచాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు దళితజాతుల్లో బహుసంఖ్యాకులుగా ఉన్న మాదిగ, చలవాది కులాల జనసంఖ్యకు తగినట్లుగా 15 స్థానాలు చొప్పున ఎన్నికల్లో రాజకీయ ప్రాతినిథ్యం కల్పించాలని, కర్ణాటక రాష్ట్రంలోని 43 వేల పారిశుద్ధ్య కార్మికులు, వాహన డ్రైవర్‌లను రెగ్యులర్ చేయాలని తెలిపిన ఆయన, జస్టిస్ సదాశివ కమిషన్‌పరంగా ఉద్యమాలు జరిపిన వారిపై నమోదు చేసిన రౌడీషీటర్ కేసులను రద్దు చేయాలన్నారు. దళిత సంఘాల నాయకులపై నమోదు చేసిన అన్ని క్రిమినల్ కేసులను రద్దు చేయాలన్నారు. ఎస్సీ జాతుల నిధులను అంతర్గత రిజర్వేషన్ ప్రాతిపదికన 6+5+1+3 ప్రకారం నిధుల పంపిణీ జరగాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో నాయకులు జె.ఎస్.శ్రీనివాసులు, రామన్న చేళ్లగుర్కి, సి.శివకుమార్, సి.రామకృష్ణ, డి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గరీబ్ కళ్యాణ్ యోజన పథకం ఉచిత బియ్యాన్ని వెంటనే పంపిణీ చేయాలి

పుట్లూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా అందచేస్తున్న ఉచిత బియ్యాన్ని మండలంలో వెంటనే పంపిణీ చేయాలని కోరుతూ బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటి తహశీల్దార్ మల్లేష్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా నెలకొన్న సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పేదలు పస్తులు వుండరాదన్న ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి 2020 ఏప్రిల్ నుండి గరీబ్ కళ్యాణ్ యోజన పథకాన్ని అమల్లోకి తెచ్చారన్నారు. ఈ పథకం కింద లబ్దిదారులకు జాతీయ ఆహారభద్రత చట్టం కింద నిత్యావసరసరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కొన్ని నెలలుగా ఉచిత బియ్యం (కేంద్రప్రభుత్వం) ఇవ్వడంల లేదు. గతంలో పేదలకు రెండు కోటాలుగా నెలకు ఒక్కొక్కరికి 10 కిలోల చొప్పున బియ్యం వేసేవారని జనవరి నుండి 5 కిలోలకు పరిమితం చేశారన్నారు. ఇది పేదలకు తీరనిలోటన్నారు. ఈ సంవత్సరం మొత్తం 12 నెలలు గరీబ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా ఉచిత బియ్యం అందించాలని ప్రధాని నరేంద్రమోడి ముందుగానే నిర్ణయించారన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలో ఎందుకు జాప్యం చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డు వున్న ప్రతి కుటుంబానికి గరీబ్ కళ్యాణ్ యోజన పథకం కింద ఉచిత బియ్యం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కుందు శ్రీనివాసులరెడ్డి, ఒబిసి మోర్చా మండల అధ్యక్షులు రాగేని రామాంజి యాదవ్, మండల ఇన్‌చార్జ్ వెంకటయ్య, ఉపాధ్యక్షులు సూర్యనారాయణరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ వి.శ్రీని వాసులురెడ్డి, ప్రధాన కార్యదర్శులు కుపేంద్రరెడ్డి, కుళ్లాయప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.



డిటికి వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

# నాగాభరణ అలంకారంలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త పట్టణంలోని పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారు సోమవారం నాగాభరణ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మాఘమాసం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు అభిషేకాలు నిర్వహించి స్వామి వారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారికి అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారు, అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.



శ్రీబుగ్గరామలింగేశ్వరున్ని అలంకరించిన దృశ్యం

# ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని స్కిల్ హబ్ సెంటర్స్‌లో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా నైపుణ్యాధికారి ఆనంద్‌రాజ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ హబ్ సెంటర్స్‌లో ఫ్రంట్ ఆఫీస్ అసోసియేషట్ మరియు జనరల్ డ్యూటీ అసిస్టెంట్ శిక్షణకు దరఖాస్తులు కోరడం జరిగిందన్నారు. చదువుకుని ఖాళీగా వున్న నిరుద్యోగ యువతి యు వకులకు ఈ స్కిల్ హబ్ సెంటర్స్‌లో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. జిల్లాలో వున్నటువంటి వనరులను మరియు డిమాండ్ దృష్టిలో వుంచుకుని యువతకు బాగా డిమాండ్ వున్నటువంటి కోర్సు ల్లో మూడు నెలల పాటు నైపుణ్య శిక్షణ ఇచ్చి అలాగే ఉపాధి అవకా శాలు కల్పించడం జరుగుతుందన్నారు. కావునా జిల్లాలోని ఆసక్తిగల యువతీ యువకులు ఈ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల స్కిల్ హబ్ సెంటర్స్‌లో ఫ్రంట్ ఆఫీస్ అసోసియేట్ మరియు జనరల్ డ్యూటీ అసిస్టెంట్ మూడు నెలల పాటు ఎలాంటి రుసుము లేకుండా ఉచిత శిక్షణ ఇస్తూ ఉచితంగా బస్సు పాస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్హత 10వతరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమో వుండాలన్నారు. ఆసక్తిగల వారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9133004626కు సంప్రదించాలని ఆయన తెలియచేశారు.

# జగనన్న ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి

పుట్లూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త మండలంలో జగనన్న ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం 5 లక్షలు ఇవ్వాలని కోరుతూ సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో డిప్యూటి తహశీల్దార్ మల్లేష్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ జగనన్న లేఅవుట్ ద్వారా దాదాపు 152 ప్లాట్లకు గాను 108 మంది లబ్దిదారులకు ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న లక్ష 80 వేల రూపాయలు ఇంటి నిర్మాణానికి లబ్దిదారునికి ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి ఒక్కొక్క లబ్దిదా రునికి 3 సెంట్ల స్థలం కేటాయించి 5 లక్షలు మంజూరు చేయడంతో పాటు ఇంటికి సరిపడు మెటీరియల్ ఉచితంగా అందచే యాలన్నారు. అంతేకాకుండా చింతకుంట సర్వేనెంబర్-1 ప్రభుత్వ భూము ల్లో సిపిఐ పార్టీ ద్వారా భూపో రాటం చేసి గత పది సంవత్సరాలుగా సాగులో వున్న అందరికి ఆన్‌లైన్ చేసి పట్టాపాసుపుస్తకం అందచేయాలని కోరారు. అంతేకాకుండా ఈ సంవత్సరం సాగు పంట నమోదు చేసి ఇవ్వాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు రమేష్, పెద్దిరాజు, ఎం.రాజు, దావీదు, ఓబుళపతి, పెద్దన్న, రమేష్, సుధాకర్, చిన్నగంగన్న, వీరాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.



డిటికి వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

# నూతన ఎస్ఐకి ఘనసన్మానం

యాడికి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డిని ఎంఆర్‌పిఎస్ నాయకులు ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా అనంతపురం డివిజనల్ ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పెద్దపుల్లయ్య ఆధ్వర్యంలో ఎస్ఐని శాలు వాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో యాడికి మండల ఎంఆర్‌పిఎస్ నాయకులు నరసింహులు, సూర్యుడు, రామాంజి నేయులు, కుళ్లాయప్ప, కమ్మగిరిరాముడు, టైలర్ పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా యాడికిరెడ్డి సేవాసంఘం ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా సేవాసం ఘం అధ్యక్షులు బొర్రె మహానందరెడ్డి ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరింపచేసి ఎస్ఐకి అభినందనలు తెలిపారు.



నూతన ఎస్ఐని సన్మానిస్తున్న దృశ్యం

# జగనన్న గృహ లబ్దిదారులకు అవగాహన

అమడగూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త మండల కేంద్రంలోని జగనన్న లేఅవుట్‌లో సోమవారం హౌసింగ్ ఏఇ భానుప్రకాష్, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు గృహాల లబ్దిదారులకు మార్కింగ్‌తో కొలతలు సరిహద్దుల గురించి అవగాహన నిర్వహించారు. అనంతరం ఏఇ లబ్దిదారులతో మాట్లాడుతూ ప్రతి ఒక్క బెనిఫిషర్‌కు 20 బస్తాల సిమెంట్ పంపిణీ చేస్తామని, బేస్‌మట్టం పూర్తి అయిన తరువాత బిల్లులు మంజూరు చేస్తామని ప్రతి ఒక విషయంపై అధికారులకు తెలియపరి చే బాధ్యత మనమీద ఆధారపడి వుంటుందని ప్రతి ఒక్కరికి జియో టాక్ అయిన వెంటనే బిల్లు మంజూరు అవుతుందని, మండల వ్యాప్తంగా వేగవం తంగా పనులు జరుగుతున్నాయని ఆయన సూచించారు. ఈ కార్య క్రమంలో అమడగూరు ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజేశ్వరి, చీకరేవులపల్లి ఇంజనీరింగ్ అసిస్టెంట్ శశికళ, జెకెపల్లి ఇంజనీరింగ్ అసిస్టెంట్ అమృత, తుమ్మల ఇంజ నీరింగ్ అసిస్టెంట్ రవీందర్‌నాయక్, పూలకుంట్లపల్లి ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజకుమార్‌నాయక్, గృహ నిర్మాణ లబ్దిదారులు పాల్గొన్నారు.



కొలతలు, సరిహద్దులపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# అంత్యక్రియల్లో పాల్గొన్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు

యాడికి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త మండల కేంద్రంలోని నారాయణ స్వామికాలనీలో నివాసం వుంటున్న మూలం చంద్రాయుడు భార్య మూలం కాంతమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలికి బంధువులు వున్నా ఆ నలుగురు పాత్ర పోషించడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ యాడికి శాఖకు సమాచారం చేరవేశారు. దీంతో ఫౌండేషన్ వారు మృతురాలి అంత్యక్రియల్లో పాల్గొని చివరి మజిలీకి చేర్చినట్లు ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో బండారు బాలకృష్ణ, బడిగింజల వేణు, కాంతమ్మ, గాంధీజీ స్కూల్ రామమోహన్, పల్లా ఆంజనేయులు, మెటికల చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



అంత్యక్రియలకు తీసుకెళుతున్న ఫౌండేషన్ సభ్యులు

# కర్నాటక మద్యం పట్టివేత

తాడిపత్రిరూరల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లి కాలనీలో హీరోషో రూం వద్ద ఒక ప్యాసింజర్ ఆటోను తనిఖీ చేయగా అందులో వున్న 48 కర్నాటక టెట్రా మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసు కున్నట్లు రూరల్ ఎస్ఐ గౌస్ మహమ్మద్ తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిఎస్‌పి విఎన్‌కె చైతన్య పర్య వేక్షణలో రూరల్ సిఐ చిన్నపెద్దయ్య, తనతో పాటు సిబ్బంది కలిసి ఆటోను తనిఖీ చేసి అందులో వున్న మద్యం ప్యాకెట్లతో పాటు ఆటోను స్వాధీనం చేసుకుని ముద్దాయి అడివిరెడ్డిని రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు.



స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న ఎస్ఐ

# నేటి నుండి ఆధార్ క్యాంపులు

పుట్లూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త మండలంలో మంగళవారం నుండి ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ యోగానందరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్యాంపులు ఈ నెల 7 నుండి 10వతేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా 7న కోమటికుంట్ల చెర్లోపల్లి, వెల్లుట్ల, తక్కళ్లపల్లి, 8న కోమటికుంట్ల, చెర్లోపల్లి, వెల్లుట్ల, శనగల గూడూరు, 9న బాలాపురం, సూరేపల్లి, మడుగుపల్లి, కందికాపుల, 10న పుట్లూరు, అర్కటివేముల, మడుగుపల్లి, కందికాపుల గ్రామాల్లో ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావునా సంబంధిత గ్రామ సచివాలయాల వాలంటీర్లు ఆయా తేదీల్లో గ్రామ ప్రజలకు ఆధార్ సేవలు అందించాలని ఆయన తెలియచేశారు.

# ప్రభుత్వవైద్యశాలకు వైద్యపరికరం వితరణ

యాడికి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త మండలంలోని రాయలచెరువు ప్రభుత్వ వైద్యశాలకు సోమవారం నారాయణ ఎడ్యుకేషనల్ సైంటిఫిక్ అండ్ టెక్నాలజీ సొసైటీ అధ్యక్షులు ఉజ్వల్ తేజస్‌నాయుడు 3 వేల రూపాయల విలువ చేసే బిపి ఆపరేటర్ పరికరాన్ని వితరణ చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యులు అప్పయ్య, దేవరాజన్‌లు మాట్లాడుతూ దాతల సహకారం అభినందనీయమని దాతలు అందించిన పరికరంతో మెరుగైన సేవలు రోగులకు అందిస్తామని తెలిపారు. మండల ంలోని ప్రజలకు సొసైటీ సేవలు వివిధ రూపాల్లో అందిస్తుండడం అభినందనీ యమని సొసైటీ సేవలు ఈ సందర్భంగా గుర్తుకు చేసుకుని వైద్యసిబ్బంది కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నిర్వాహకులు పరిమి కృష్ణవేణి, పరిమి విక్రమ్, శ్రీకాంత్, ఆరోగ్య సిబ్బంది షబ్బీర్, శోభ, సరోజమ్మ, రేచల్, అనూష, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



బిపి ఆపరేటర్ పరికరాన్ని అందచేస్తున్న పరిమి ఉజ్వల్ తేజస్‌నాయుడు

# పోలీసుల అదుపులో ఎర్రచందనం దొంగలు

పుట్లూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త తమిళనాడుకు చెందిన 10 మంది ఎర్రచందనం దొంగలను మండలంలోని ఎ.కొండాపురం వద్ద సోమవారం తెల్లవారుజామున తాడిపత్రి డిఎస్‌పి చైతన్య, పుట్లూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతపురం - తాడిపత్రి ప్రధాన రహదారిపై కడప ప్రాంతానికి వెళుతున్న వారిని పుట్లూరు ఎస్ఐ వెంకటప్రసాద్ సిబ్బందితో కలిసి ఎ.కొండాపురం వద్ద అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ విషయానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

# అశ్వత్థం హుండీ లెక్కింపు

పెద్దపప్పూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త మండలంలోని అశ్వత్థంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మూడవ వారం ఏర్పాటు చేసిన తాత్కాలిక హుండీలను సోమవారం లెక్కించారు. ఇందులో మొత్తం 7,44,316 లక్షల రూపాయల ఆదా యం వచ్చింది. ఈ లెక్కింపు కార్యక్రమం ఇన్‌స్పెక్టర్ జె.లక్ష్మినారాయణ పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ సుబ్రమణ్యం, ఆలయ కమిటీచైర్మన్ శ్రీనివాసరెడ్డి, ధర్మకర్త గంగిరెడ్డి, శివస్వాములు, భక్తబృందం పాల్గొన్నారు.



హుండీ లెక్కింపు నిర్వహిస్తున్న దృశ్యం

# కార్యకర్తలను మాజీ ఎమ్మెల్సీ పరామర్శ

అమరాపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త మండల పరిధిలోని నిద్రగట్ట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెంకటరావు, చంద్రప్పలు గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురి కావడంతో స్థానిక నాయకులు ఈ విషయం తెలియజేయగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుల తిప్పేస్వామి ఆయా కుటుంబాలను సోమవారం పరామర్శించారు. వారు ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు మాజీ ఎమ్మెల్సీ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం నందు నిద్రగట్ట సర్పంచ్ రాధమ్మ, పట్టణ అధ్యక్షులు మనోహర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్, మాజీ సర్పంచ్ హనుమంతరాయప్ప, మాజీ ఎంపిటిసి శివకుమార్, పంచాయతీ అధ్యక్షులు తిప్పన్న, యూనిట్ ఇంచార్జ్ గౌడరంగప్ప, ఎంపిటిసి ఓంకారస్వామి, చిత్తప్ప, త్యాగరాజు, ఇంచార్జ్ కృష్ణమూర్తి, లక్ష్మన్న బూతరాజ్ తదితరులు పాల్గొన్నారు.

